ఎవ్వాని గళములో నవ్వుకొన్నది
నందనారామ పుల్ల మందార వల్లి;

ఎవ్వాని కలములో నివ్వటిల్లెను
విశ్వ భారతీ మంజు మంజీర రవము;

ఎవ్వాని చెలిమిలో నివ్వాళు లెత్తెను
పర్దాలు లేని సౌహార్ద లక్ష్మి;

ఎవ్వాని కలిమిలో పవ్వళించెను
సుప్త గుప్తదాన వ్రతప్రాప్త తృప్తి;

అతడు నందూరి వంశ పయః పయోధి
చంద్రముడు రామ కృష్ణమాచార్య సుకవి;
గద్య పద్య తారాతోరణాద్యనేక
కావ్య నిర్మాణ చాతురీ సవ్యసాచి.

– కరుణశ్రీ